ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

భాషా సాంస్కృతిక శాఖ - 29-03-2017 న "హేవలంబి" నామ ఉగాది ఉత్సవాల నిర్వహణ - కళారత్న (హంస) మరియు ఉగాది పురస్కారాల ఎంపిక - సలహామండలి ఏర్పాటు - ఉత్తర్వులు

యువజనాభ్యుదయ, పర్యాటక మరియు భాషా సాంస్కృతిక(భా.సా) శాఖ

జి.ఓ.ఆర్.టి.సంఖ్య.120 తేది.17.03.2017

క్రింది వాటిని పరిశీలించండి

సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ వారి లేఖ సంఖ్య తేది. 15-03-2017.

\- - -

ఉత్తర్వు:

సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు సూచికలోని లేఖ ద్వారా 2017 మార్చి 29వ తేదీన హేవలంబి' సంవత్సరఉగాదిఉత్సవాలు నిర్వహించవలసి ఉన్నది. ఈ ఉత్సవ నిర్వహణకై ఈ క్రింది చర్యలు చేపట్టవలసి ఉన్నది.

1) భాషా సాంస్కృతిక శాఖతో పాటు దేవదాయ, ధర్మదాయ శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, తిరుమల తిరుపతి దేవస్థానములు పాలుపంచుకుంటాయి.
2) భాషా సాంస్కృతిక శాఖ కళారత్న (హంస) పురస్కారాలకు ఒక్కొక్కరికి రూ.50,000/-ల చొప్పున ప్రతిపాదించడమైనది. పురస్కారాలతో పాటు హంస ప్రతిమలు, శాలువ, ప్రశంసాపత్రం కూడా బహూకరిస్తాము.

ఈ క్రింది రంగాలలో కళారత్న (హంస) పురస్కారాలు ఉంటాయి.

1) సాహిత్యం, 2) సంగీతం, 3) నృత్యం, 4) చిత్రలేఖనం, 5) శిల్పం, 6) నాటకం, 7) జానపదం, 8) మిమిక్రీ, 9) అవధానం

3) ఉగాది పురస్కారాలు ఒక్కొక్కరికి రూ.10,116/-లు ప్రతిపాదించడమైనది. పురస్కారాలతో పాటు శాలువ, ప్రశంసాపత్రం, తెలుగు తల్లి జ్ఞాపిక బహూకరిస్తాం. ఈ క్రింది రంగాలలో పురస్కారాలు ఇవ్వ బడతాయి.

1) సాహిత్యం, 2) సంగీతం, 3) నృత్యం, 4) చిత్రలేఖనం, 5) శిల్పం, 6) నాటకం, 7) జానపదం, 8) మిమిక్రీ, 9) అవధానం, 10) వైద్యం, 11) మ్యాజిక్, మైమ్, 12) హరికథ, బుర్రకథ, 13) జర్నలిజం. 14) సంఘ సేవ ఇవి కాక కమిటీ ఇతర రంగాలనైనా సూచించవచ్చును.

4) సూచికననుసరించి కళారత్న (హంస) పురస్కారం మరియు ఉగాది పురస్కారం ఎంపికకోసం సలహామండలిని ఏర్పాటు **చేయడమైనది.**

శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షులు
ఉపసభాపతి, ఆంధ్రప్రదేశ్ శాసనసభ

1) శ్రీ వర్ల రామయ్య
అధ్యక్షులు, ఆ.ప్ర. హౌసింగ్ కార్పోరేషన్ సభ్యులు

2) శ్రీ కూచిభట్ల ఆనంద్,
చైర్మన్, కూచిపూడి నాట్యారామం సభ్యులు

(త్రిప్పిచూడుము)

3)	శ్రీ వి.వి.వి.చౌదరి, శాసనమండలి సభ్యులు	సభ్యులు
4)	**డా॥ శ్రీకాంత్ నాగులాపల్లి** **ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి**	సభ్యులు
5)	**పద్మశ్రీ ఎస్.వి.రామారావు** చిత్రకారులు	సభ్యులు
6)	**శ్రీమతి బాలకొండలరావు** కూచిపూడి నాట్య గురువు	సభ్యులు
7)	డా॥ బుసురపల్లి వెంకటేశ్వర్లు మృదంగ విద్వాంసులు	సభ్యులు
8)	శ్రీ ఖాదర్ మొహియుద్దీన్ ప్రముఖ రచయిత	సభ్యులు
9)	శ్రీ ఉమామహేశ్వరరావు ప్రముఖ రచయిత	సభ్యులు
10)	శ్రీ ఈమని శివనాగిరెడ్డి, ప్రముఖ శిల్పి	సభ్యులు
11)	శ్రీ పెద్ది రామారావు ప్రముఖ నటులు	సభ్యులు
12)	**డా॥ డి. విజయ్ భాస్కర్** సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ	సభ్యులు, కన్వీనర్

5) పైన తెలిపిన ప్రముఖులతో కళారత్న (హంస) అవార్డులు మరియు ఉగాది పురస్కారాల ప్రదానం కొరకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక కోసం సలహామండలి నియమిస్తూ ఉత్తర్వులు జారీ **చేయడమైనది.**

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వులు మేరకు వారి పేరుమీదుగా జారీ చేయడమైనది.)

శ్రీకాంత్ నాగులాపల్లి,

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి(పూర్తి అదనపు బాధ్యత)

టు:

సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్, వెలగపూడి

అమరావతి

సంబంధిత సభ్యులకు (భాషా సాంస్కృతిక శాఖ ద్వారా)

//ఉత్తర్వుల మేరకు :: జారీచేయడమైనది //

విభాగాధికారి